క్లుప్తంగా

'మైసూర్ పులి.. టిప్పు సుల్తాన్' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రావినూతల వరప్రసాద్

నంద్యాలవ్యవసాయం: నంద్యాల జిల్లా బార్ అసోషియేసన్ అధ్యక్షుడు రావినూతల వరప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో టిప్పుసుల్తాన్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నజీర్ అహమ్మద్ రచించిన మైసూర్ పులి టిప్పు సుల్తాన్.. అనే పుస్తకాన్ని వరప్రసాద్ ఆవిష్కరించారు. ముసరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ సమద్, జిల్లా అధ్యక్షులు రఫీ, మహమ్మద్ అబుసలై, మహబూబ్ బాషా, అబ్దుల్ అలీం పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కాంతారావు నాయక్

గోస్పాడు: గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కాంతరావు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలకు శనివారం ఎండ వేడిమిపై అవగాహన కల్పించారు. ఎండల్లో పనులు చేయరాదని, వడదెబ్బతో వేడిమి వల్ల తలెత్తే వ్యాధులు, ఇబ్బందులను వివరించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆర్. జంబులదిన్నెలో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ, ఇంజేడు, సుద్దమల్ల గ్రామాల్లో వెలిసిన ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీనరసింహ కంబగిరిస్వామికి అభిషేకాలు, కుంకుమార్చన, ఆకుపూజ చేసి మొక్కు తీర్చుకున్నారు. అర్చకులు లక్ష్మణస్వామి, భాస్కర శర్మ, అనంతయ్య, కమలేష్‌శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహానందీశ్వరుడికి నేడు ప్రదోషకాలాభిషేకం


మహానంది: మహానందిలో కొలువైన మహానందీశ్వరుడి గర్భాలయం ఎదురుగా ఉన్న నందీశ్వరుడికి ఆదివారం ప్రదోషకాలంలో నందీశ్వరాభిషేకం పూజలు నిర్వహిస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ సాయంత్రం 4 గంటలకు అభిషేకం ఉంటుందన్నారు. నందీశ్వరుడికి అభిషేకం చేసుకోవడం ద్వారా సకల దోషాలు తొలగిపోతాయని చెప్పారు.

తెలుగు సంస్కృతికి ప్రతిరూపం కూచిపూడి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

కర్నూలు కల్చరల్: తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు కూచిపూడి నృత్యం ప్రతిరూపమని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కూచిపూడి సిద్ధేంద్ర యోగి కళా పీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి అన్నారు. భరత కళా గ్రామ, నాట్య వేద కూచిపూడి కళా నిలయం, టీజీవీ కళా క్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి శిక్షణ ముగింపు కార్యక్రమం కూచిపూడి నవ వసంతం పేరుతో శనివారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో జరిగింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్ అవార్డు గ్రహీత బెంగళూరు భరత కళా గ్రామ అధ్యక్షులు డాక్టర్ ఆర్.వసంత్ కిరణ్, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, డాక్టర్ వసంత్‌కుమార్ మాట్లాడారు. శిక్షణలో పాల్గొన్న కళాకారులచే ప్రదర్శించిన కూచిపూడి నత్య అలరించింది. కేరళకు చెందిన కళాకారులు ప్రదర్శించిన కథక్ నృత్యం ప్రత్యేకంగా నిలిచింది. అనంతరం అతిథులను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాట్యాచార్యులు కె.తేజేశ్వర్, పి.రోహిత్ కుమార్, కళాక్షేత్రం కార్యదర్శి మహమ్మద్ మియ్యా పాల్గొన్నారు.



నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారిణులు

బాబు మాయ మాటలను ప్రజలు నమ్మరు

బొమ్మలసత్రం: కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్న చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మరని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 9, 11వ వార్డుల్లో కౌన్సిలర్ తమీమ్, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ నౌమన్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అలాగే ప్రచారానికి వార్డువాసులు బ్రహ్మరథం పట్టారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. పడకండ్ల సుబ్రహ్మణ్యం, సలాముల్లా, కత్తిశంకర్, నెరవాటి సత్యనారాయణ, ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, అడ్వకేట్ రామచంద్రారెడ్డి, జేపీ వెంకటస్వామి, రహేలమ్మ, దామోదరరెడ్డి, జేపీ వినయ్, వెంకటరెడ్డి , సునీల్ రెడ్డి, మహమ్మద్ హుసేన్, నెరవాటి రవి, రెహమాన్, రాఘవ, బాషా, నూర్, అబ్దుల్లా, రఫి, అప్సర్, అన్వర షాలు, కరిముల్లా, బిలాల్, మాబాషా, శెట్టిభాయ్, సుధాకర్, 9వ వార్డు నాయకులు దండే బొజ్జయ్య, ఆర్ల వెంకటస్వామి, దండే సుధాకర్, దండే శ్రీనివాసులు, చందు,తిమ్మయ్య, కటకం లక్ష్మణస్వామి, రామచంద్రయ్య, మార్కెట్ కలాం, గాండ్ల సుధీర్, భవనాసి వాసు, హర్ష, మిద్దె సుబ్బయ్య, మిద్దె చంద్రశేఖర్, అన్వర్‌బాషా, మాబాషా, మాజీకౌన్సిలర్ లక్ష్మిబాయి, సద్దాం పాల్గొన్నారు.



నంద్యాలలో శిల్పా రవి ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



బట్టలు ఇస్త్రీ చేస్తున్న శిల్పా రవి

నంద్యాల(అర్బన్): అమలు సాధ్యం కాని హామీలతో మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబును నమ్మవద్దని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం మండలంలోని పోలూరు, మునగాల గ్రామాల్లో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, ప్రభుత్వాసుపత్రిలో 500 పడకల ఏర్పాటు, మెడికల్ కళాశాల, ఐదు అర్బన్ హెల్త్‌సెంటర్లు, నాడు-నేడు కింద 112 పాఠశాలల అభివృద్ధి, ఆర్‌డీటీ సహకారంతో రూ.3.05 కోట్లతో మహిళా జూనియర్ కళాశాల, ఐటీఐ, ఉర్దూ కళాశాల, వసతి గృహాల నిర్మాణాలను చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీ ఉస్మాన్, మహేశ్వరరెడ్డి, భూపాల్‌రెడ్డి, సర్పంచ్ ప్రతాప్, బాలచంద్రారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విజయ్, ఇక్బాల్, కలాం, కరీమ్, సుధాకర్‌రెడ్డి, సతీష్ రెడ్డి, సుంకిరెడ్డి, చాంద్, ఏహోవా, గోపాల్‌రెడ్డి, నాయకులు లోకేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డి, శీను, మల్లి పాల్గొన్నారు.



పోలూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి



మూడురాళ్లపల్లెలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

చాగలమర్రి : మండలంలోని కదిరిపురం తండా, కదిరిపురం, మూడురాళ్లపల్లె, చింతలచెరువు, కొలుములపేట, పెద్ద వంగలి, చిన్న వంగలి, శెట్టివీడు, గొడిగనూరు, డి.కొత్తపల్లె తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి శనివారం రోడ్‌షో నిర్వహించి ప్రజలకు ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషు రమేష్, మాజీ ఎంపీపీ రఘునాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు పత్తి నారాయణ, లక్ష్మీరెడ్డి, ఎద్దుల రాజేశ్వరి, ప్రభుకాంత్, సర్పంచ్‌లు మూడె శ్రీలక్ష్మీబాయి, రామ్లానాయక్, గోవిందయ్య, ఈశ్వర్‌రెడ్డి, చీపాటి సంజీవ రాయుడు, ఉప సర్పంచ్ ఓబులేసు, రమణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, యర్రం పుల్లయ్య, స్వామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, హనుమంతరెడ్డి, బచ్చు సుబ్రహ్మణ్యం, గణపతిరెడ్డి, యర్రం ప్రసాద్, సుబ్బయ్య, రవి, బికారి, బాషా, రామగుర్విరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, స్టీఫెన్‌బాబు, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.



కేపీ తండాలో జరిగిన రోడ్‌షోలో గిరిజనుల నృత్యం

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ బలిజ నాయకులు


బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని 8వ వార్డు ఉప్పరిపేట వీధికి చెందిన బలిజ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు మహేష్‌కుమార్, దాసరి మల్లికార్జున, దాసరి భ్రమరాంభ, రాంప్రసాద్, దాసరి అనురాధ, దాసరి రామకృష్ణ, ఇంద్రదేవి, సోమశేఖర్, పుష్పావతి, మురళీధర్, పద్మావతి, టైలర్ శ్రీను, దండు సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, సుధాకర్, మహేష్, శేఖర్, భాస్కర్, హేమంత్, భువన్, మోహన్, కిట్టప్ప, రామకృష్ణతో పాటు 100 కుటుంబాలు శనివారం శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మిద్దె శివరాం, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జగన్‌ప్రసాద్, కౌన్సిలర్ తౌహిద్, పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, కైలాస్ నాథ్, నీలి చంద్రశేఖర్, మల్లికార్జున, చుమ్మా నాగన్న, పడకండ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

బొమ్మలసత్రం: నంద్యాల మండలం చాబోలు గ్రామ టీడీపీ నాయకులు సాదయ్య, పెద్దింటి లింగమల, కడియం మల్లంగి, గుండ,పాడు స్వామినాథం, బొల్లవరం ఓబులేసు, చాకలి రాముడు, తీగల శ్రీను, పెద్దింటి సుధాకర్, యరనాగి కంబగిరి, గురువయ్య, మేకల శివప్రసాద్, నడిపి సుబ్బరాయుడు, ఫ్రాన్సిస్, ప్రసాద్, హజరత్‌తో పాటు 50 కుటుంబాలు, నంద్యాల పట్టణంలోని 34వ వార్డు వీసీ కాలనీ టీడీపీ నాయకులు సాఫి నవాబ్, టైలర్ సోఫి సమాన్, దాదా బాషా, మహబూబ్‌బాషాలు శనివారం శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, మదార్‌సా, అహమ్మద్ హుసేన్, మధుగోపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జాకీర్ ఉన్నారు.



పార్టీలో చేరిన నంద్యాల 34వ వార్డు టీడీపీ నాయకులతో మోహన్‌రెడ్డి



పార్టీలో చేరిన చాబోలు టీడీపీ నాయకులతో మాట్లాడుతున్న శిల్పా మోహన్ రెడ్డి

సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

నంద్యాల: నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసులు తెలిపారు. శనివా రం స్థానిక కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి పారదర్శకంగా సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 354, శ్రీశైలంలో 271, నందికొట్కూరులో 301, నంద్యాలలో 351, బనగానపల్లెలో 332, డోన్ నియోజకవర్గంలో 349, మొత్తం 1,958 బ్యాలెట్ యూనిట్లను అన్ని నియోజకవర్గాలకు చేరవేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కమిషన్ ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో అత్యంత పారదర్శకతతో సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియనును చేపట్టామని వివరించారు.

అసెంబ్లీల పరిధిలోని ఈవీఎంలు కూడా..

నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ల రెండవ దఫా ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామని ఎన్నికల పరిశీలకుడు పంకజ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో నంద్యాల పార్లమెంట్ పరిధిలోనున్న పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్ల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అలాగే అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ఆదేశానుసారం 20 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్‌లో ఉంచామని చెప్పారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శతచండీ యాగానికి పూర్ణాహుతి



హోమ పూజల్లో పాల్గొన్న పీఠాధిపతి దస్తగిరి

శ్రీశైలం : క్షేత్ర పరిధిలోని పాతాళగంగ రోడ్డులో ఉన్న దస్తగిరి ఆశ్రమంలో లోక కళ్యాణం కోసం 11 రోజుల పాటు నిర్వహించిన శతచండీ, మహారుద్ర యాగాలకు శనివారం పూర్ణాహుతితో ముగింపు పలికారు. ఆశ్రమ పీఠాధిపతి దస్తగిరి స్వామీజీ మాట్లాడుతూ దేశమంతా సుభిక్షంగా ఉండాలని, అన్ని రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలనే సంకల్పంతో లోక కళ్యాణం కోసం ఈ యాగాలను నిర్వహించడం జరిగిందన్నారు.

రేపు బలిజసంఘీయుల ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న పడకండ్ల సుబ్రహ్మణ్యం

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని స్థానిక సౌజన్యాఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు పడకండ్ల సుబ్రమాణ్యం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ, సామాజిక అంశాలపై సంఘీయులతో చర్చ జరిపేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంఘీయులంతా ఎలా ముందుకు వెళ్లాలో సంయుక్తంగా దిశా నిర్దేశం చేసుకోవటానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా హాజరవుతారన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు పరమేశ్వరరాజశేఖర్, బొల్లెద్దుల రవి, జగన ప్రసాద్, కైలాస్‌నాథ్, చంద్రశేఖర్,అడ్వకేట్ శ్రీను, చుమ్మారవి మరియు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

ప్రచారం



27వ వార్డులో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి

బొమ్మలసత్రం: రాష్ట్రంలో మే 13న వీచే ఫ్యాన్ గాలికి కూటమి పార్టీలు పరారవుతాయని నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 27వ వార్డు మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు శోభారాణి, వార్డు ఇన్‌చార్జ్ దేవనగర్‌బాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుకులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి కారు రవికుమార్, నాయకులు రవికిరణ్, ఇమ్మానియేలు, మత్తయ్య, మోహన్, కరీముల్లా, ఈశ్వర్, శ్రీను పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఆకుమల్ల రహీం

నంద్యాల(అర్బన్): జగనన్న పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, మరోమారు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని మైనార్టీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమల్ల రహీం తెలిపారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవికి మద్దతు గా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం అయ్యలూరు మెట్టలో ఇంటింటిప్రచారం నిర్వహించారు. బీష్మా, శివరామిరెడ్డి, మహేష్ ఆచారి, రసూల్, నాగరాముడు, మధు, సుబ్బయ్య, వేణు పాల్గొన్నారు.



కాకరవాడలో కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న కర్రా గిరిజారెడ్డి, సిద్దార్థరెడ్డి

ఉయ్యాలవాడ : చంద్రబాబు మాయ మాటలను నమ్మవద్దని ఆయనకు ఓటుతో గుణపాఠం చెప్పాలని రాష్ట్ర బిడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బుద్దా చంద్రమోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకుడు సిద్దార్థరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కాకరవాడ, ఒంటిద్దుపల్లె, ఇంజేడు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పోచా రాధాక్రిష్ణారెడ్డి, మేకల ఓబులేస్, రామ్మోహన్, ఉప సర్పంచ్ పార్థసారథి రెడ్డి, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, బేతి మధుసూధన్ రెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, కర్రా తేజారెడ్డి, సుధాకర్ రెడ్డి, హుసేన్‌రెడ్డి, బాలిరెడ్డి, కర్రెపు చలపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ముసాని శివానందరెడ్డి, కొట్టాల భాస్కర్‌రెడ్డి, గగ్గెర వెంకటేశ్వర్లు, బైరెడ్డి రాజశేఖరరెడ్డి, మార్తల పెద్దపుల్లారెడ్డి, చిన్నపుల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే..ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి శనివారం అల్లూరు, ఎస్.కొత్తపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దుత్తల మీనాక్షి, పోచా రాధమ్మ, దుత్తల మహేశ్వరమ్మ, డాక్టర్ శేషశయనారెడ్డి, ప్రొఫెసర్ దుత్తల రామచంద్రారెడ్డి, ఓబుళరెడ్డి, ఎర్రారెడ్డి, దుత్తల వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



జూలేపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గోస్పాడు: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోటేష్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని యాళ్లూరు, ఎం.కృష్ణాపురం, గోస్పాడు, ఎం.చింతకుంట్ల, పసురపాడు, జూలేపల్లె గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదిగలంతా ఏకమై ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని కోరారు.సుధాకర్, రాధమ్మ, రాణి, మనీ, సులోచన పాల్గొన్నారు.



యాళ్లూరులో ఓటు అభ్యర్థిస్తున్న శిల్పా రెడ్డి

గోస్పాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని శిల్పారెడ్డి అన్నారు. మండలంలోని యాళ్లూరు గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శకుంతలమ్మ, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్ గడ్డం రత్నమ్మ, ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ఆళ్లగడ్డ ముస్లిం వీధిలో ప్రచారం చేస్తున్న గంగుల సుదర్శన్‌రెడ్డి, ఎస్‌వీ జగన్



అల్లూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ

ఆళ్లగడ్డ: ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు గంగుల సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌తో కలిసి పట్టణంలోని ముస్లీం వీధుల్లో ప్రచారం చేశారు. అలాగే బాచేపల్లిలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డితో కలిసి గంగుల అవంతికారెడ్డి ఇంటింటికీ తిరిగి తమ సోదరుడు బిజేంద్రారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.



చిత్రేనిపల్లెలో ప్రచారం చేస్తున్న మనోహర్ రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటున్న సారికారెడ్డి

రుద్రవరం: జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, గంగుల సారికారెడ్డి, గంగుల ప్రసన్న పేర్కొన్నారు. మండలంలోని ముకుందాపురం, చిత్రేనిపల్లె గ్రామాల్లో శనివారం వారు వేర్వేరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గుండా వెంకటనరసింహయ్య, మాధవ, బాలయ్య, నరసింహ, బీసు, నాగముని,కొల్లం పుల్లయ్య, జాకీర్, నంబర్‌వన్ వుశేని, బైరి హరి, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బాలీశ్వరెడ్డి, ప్రసాదరెడ్డి, కేసీ నరసింహులు, సింగరయ్య, సర్పంచు గుండా లక్ష్మీదేవి ఉన్నారు.

నంద్యాల(అర్బన్): సంక్షేమాభివృద్ధితో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని శిల్పా నాగినిరెడ్డి సోదరి ధరణిరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో సర్పంచ్ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని కోరారు.



ప్రచారంలో పాల్గొన్న ధరణీ రెడ్డి